02 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07 సంచిక : 125 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



ఈ దసరా పండగ
మీకు సకల శుభాలను
కలుగజేయాలని కోరుకుంటూ

పాఠకులకు ప్రకటన కర్తలకు
మిత్రులకు శ్రేయోభిలాషులందరికి

## విజయదశమి శుభాకాంక్షలు



వెలుతురు
- యాజమాన్యం

గమనిక..
దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు పత్రికకు సెలవు..
తిరిగి శనివారం సంచిక వెలువడును..

## ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



విజయదశమి పండుగ సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను. అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా దసరా ప్రత్యేకతను కలిగివుంది.విజయదశమి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం నింపా లని, సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొం దించా లని కోరుకుంటున్నాను. ప్రజలందరికీ సుఖసంతోషాలు, అభివృద్ధి, ఆరోగ్యం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.



తెలంగాణ డీజీపీ గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బి.శివధర్ రెడ్డి.

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



## రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ (విజయదశమి) శుభాకాంక్షలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

దసరా పండుగ(విజయదశమి) సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు.తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆ దుర్గామాతను ప్రార్థించారు.

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

### దేశ సేవలో ఎప్పుడూ ముందే

### ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..ఒక నిర్మాణాత్మక శక్తి

### శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్1( వెలుతురు):

*భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.*







ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన



## ప్రజల సౌకర్యార్థం షోరూంలో ఏర్పాటు

- ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

గతంలో హైదరాబాద్ కే పరిమితమైన పెద్ద పెద్ద షోరూం లు ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంకు రావడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను బుధవారం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం షో రూమ్ లోని వివిధ సామాగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ చెడుపై మంచికి, అజ్ఞానంపై జ్ఞానానికి, అన్యాయంపై న్యాయానికి సంకేతంగా నిలుస్తుందని అన్నారు. ఈ పర్వదినం ప్రతి ఇంట్లో సుఖశాంతులు నింపి, ప్రజల జీవితాల్లో మరింత ఆనందం, అభివృద్ధి, ఐక్యతను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు


### సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ

### గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల





మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత....
ఎఐజి హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన దామోదర్ రెడ్డి అలియాస్ దామన్న....
కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దామోదర్ రెడ్డి...

## రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ దసరా శుభాకాంక్షలు

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మంత్రి శ్రీమతి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. పురాణ కాలం నుంచి చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను మనమంతా జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణలో ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకునేందుకు తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ శరన్నవరాత్రులను ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకగా చెప్పుకోవచ్చు. ఊరు, వాడలంతా అమ్మవారి సంబరాలతో భక్తి భావం ఉట్టిపడుతోంది. ముఖ్యంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రజా సంక్షేమం- రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నా.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్1(వెలుతురు): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి

## 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

- ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం
- ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం
- దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు

## రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:



చెడు పై మంచి సాధించిన విజయంగా దసరా (విజయదశమి ) జరుపుకుంటారని రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ శమీ పూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలయ్ బలాయ్ తీసుకొని, పెద్దల ఆశీర్వాదం తీసుకొని శుభసూచకంగా భావించే పాలపిట్ట ను దర్శించుకోవడం మన సంస్కృతి సంప్రదాయాల్లో భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ విజయదశమి అందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంచి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ విజయదశమి నుండి ప్రతి ఒక్కరి జీవితంలో మరిన్ని విజయాలు సాధించేలా ఆశీర్వాదం ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అమ్మవారిని ప్రార్థించారు.



## కరీంనగర్ మహాశక్తి ఆలయానికి "శ్రీ"ధర హాసం

### అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

### బండి సంజయ్ తో కలిసి మహాశక్తి ఆలయంలో దాండియాను వీక్షించిన శ్రీధర్ బాబు

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:

దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే నడిచాయి. 9 రోజులు...9 లక్షల



మందికిపైగా భక్తులు మహాశక్తి అమ్మవార్లను దర్శించుకుని తరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

## కరీంనగర్ మహాశక్తి ఆలయానికి "శ్రీ"ధర హాసం

కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిల్లలు, యువత ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. నవరాత్రి ఉత్సవాల్లో రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవార్ల ఆలయంలోనే ఉత్సాహంగా గడుపుతూ దాండియా ఉత్సవాల్లో మునిగి తేలుతూ ఉత్సాహంగా చిందులేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్పూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేశారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పించారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేయడం కరీంనగర్ జిల్లా చరిత్రలో ఒక రికార్డుగా నిలిచిపోనుంది. ఇంతటి మహిమాన్వితమైన మహాశక్తి అమ్మవార్ల ఆశీర్వాదం అందుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ, ఆధ్యాత్మిక ప్రముఖులు రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పోటీలు పడటం విశేషం. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అనేక మంది ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చి 'మహాశక్తి' ఆలయాన్ని దర్శించుకుని ముగ్గురమ్మల సమక్షంలో ఆశీర్వచనం అందుకోవడం గమనార్హం. దసరా నవరాత్రి ఉత్సవాల చివరి రోజైన బుధవారం రోజు కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విచ్చేసి ముగ్గురమ్మలను దర్శించుకోవడం నవరాత్రి ఉత్సవాల్లో హైలైట్ గా నిలిచింది. మహాశక్తి ఆలయాన్ని దర్శించుకునేందుకు శ్రీధర్ బాబు విచ్చేస్తున్నారని తెలియగానే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీధర్ బాబును సాదరంగా తోడ్కొని అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆలయ పూజారులతో ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అమ్మవార్ల దర్శనానంతరం శ్రీధర్ బాబుతో కలిసి బండి సంజయ్ దాండియా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేలాది మంది యువతీ యువకులు, హిందూ బంధువులంతా దాండియా కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేస్తుంటే శ్రీధర్ బాబు, బండి సంజయ్ ఆద్యంతం వీక్షించడగం విశేషం.

## సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

**- ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ**

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):**

దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. ప్రస్తుతం బస్‌స్టాండ్‌లు అన్ని జనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దసరాకి ప్రత్యేకంగా 7754 బస్సులను ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఆరంఘర్, ఎల్బీ నగర్, ఉప్పల్ వంటి రద్దీ ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాండ్‌లను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో పండగలకు జనాలు ఆర్టీసీ బస్సులలో కిక్కిరిసిన రద్దీతో వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పండగలకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయడంతో.. ప్రయాణికులు ప్రశాంతంగా జర్నీ చేస్తున్నారు. బస్సులు చాలా ఉండడంతో చాల మంది ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక 2013 జీవో ప్రకారమే పండగలకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. రిటర్న్ జర్నీ ఖాళీగా రావాల్సి వస్తుండటంతో.. చాలా మినిమం చార్జీలు వసూలు చేస్తున్నామని తెలిపారు. రేపే దసరా కాబట్టి ఇప్పటికే సగానికి పైగా సిటీ ఖాళీ అవ్వగా.. రాత్రికి మొత్తం ఖాళీ అయ్యే

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమోగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

## 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

**విజయనగరం,అక్టోబర్1( వెలుతురు):**

ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్



సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

# రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసు

### ఢిల్లీ నుంచి ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు






**న్యూఢిల్లీ,అక్టోబర్1( వెలుతురు):**

రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు. ఆయన సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీశ్, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

- **గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు**
- **జిఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు**
- **ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి**



**ముంబయి,అక్టోబర్1( వెలుతురు):**

ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

## గోదావరికి మరోమారు వరదపోటు

**రాజమహేంద్రవరం,అక్టోబర్1( వెలుతురు):**

గోదావరికి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. అఖండ గోదావరి తీరం వరద గుప్పిట్లో ఉంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 13.6 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ



చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. 12.61లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర, తెలంగాణతో పాటు దండకారణ్యం, పరిసర ప్రాంతాల్లోని ఉప నదులన్నీ ఉప్పొంగి ప్రవహించడంతో ఆ వరదనీరు గోదావరిలోకి చేరుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

## మహారాష్ట్రలోని ప్రసిద్ధిగాంచిన కేలాపూర్ జగదంబ మాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్






**కేలాపూర్ వెలుతురు అక్టోబర్ 01:**
మహారాష్ట్రలోని ప్రసిద్ధిగాంచిన కేలాపూర్ జగదంబ మాత బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి భారీ సంఖ్యలో ఆదిలాబాద్ నుండి భక్తులు తరలి రావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మవారి దయతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు..

# కరీంనగర్ లో అట్టహాసంగా మహిషాసుర సంహారం



మహాశక్తి ఆలయం వద్ద మహిషాసురుడి దిష్టిబొమ్మను దగ్గం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, మహిషాసుర సంహారాన్ని తిలకిస్తూ జై దుర్గాభవానీ అంటూ నినదించిన భక్తులు, ధర్మరక్షణ కోసం చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పర్వదినం, అధర్మానికి, అక్రమాలకు, అరాచకాలకు పాల్పడే వారిపై అంతిమ విజయం ధర్మానిదే,

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:

## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి వెలుతురు అక్టోబర్ 01:**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అపత్కాలంలో గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకుని నిండు ప్రాణాన్ని కాపాడారు. బుధవారం రాత్రి సుమారు 9 గంటలకు మంత్రి శ్రీధర్ బాబు మంథనిలో అధికారిక కార్యకలాపాలు ముగించుకుని కరీంనగర్‌కు తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో పెద్దపల్లి శివారుల్లో ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై, గాయాలతో పడి ఉండడాన్ని గమనించి వెంటనే స్పందించారు. వాహనాన్ని సమకూర్చి గాయపడిన వ్యక్తిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రుడికి సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



# అంకుటిత దీక్షతో మెడికల్ సీటు సాధించిన అక్షర

**ఆత్మకూర్ గ్రామానికి గర్వకారణం**

**- యాతాకుల కుటుంబానికి మరో విజయతాండవం**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:**
హైదరాబాద్ రాంనగర్ నివాసి, ఆత్మకూర్ గ్రామానికి చెందిన యాతాకుల కుటుంబపు ముద్దుబిడ్డ అక్షర మరో గొప్ప విజయాన్ని నమోదు చేసింది. పట్టుదలతో కృషి చేస్తూ, మెడికల్ ప్రవేశ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి, రెండో దశ కౌన్సెలింగ్‌లో మల్లారెడ్డి మెడికల్ కాలేజీ (CMRM)లో ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. యాతాకుల మంగమ్మ మనుమరాలు –చిన్నప్పటి నుంచే ప్రతిభ, యాతాకుల మంగమ్మ చిన్నకొడుకు అశోక్–ఉపేంద్రల కుమార్తె అక్షర, విద్యాభ్యాసంలో చిన్నప్పటి నుంచే ప్రతిభను ప్రదర్శించింది. కష్టపడి చదువుతూ నీట్ పరీక్షలో 360 మార్కులు, 2,92,382 ర్యాంక్ సాధించి వైద్యవిద్యలో అడుగుపెట్టే అవకాశం సొంతం చేసుకుంది. అక్షర విజయంతో ఆత్మకూర్ గ్రామానికి మరో మెడికల్ సీటు రావడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “అక్షర కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి మూలం” అని



అభిప్రాయపడ్డారు. డాక్టరై సమాజానికి సేవ చేయాలన్న అక్షర సంకల్పం. అక్షర మాట్లాడుతూ “నేను సాధించిన ఈ మెడికల్ సీటు వ్యక్తిగత విజయమే కాదు, నా కుటుంబం, నా గ్రామం, నా సమాజం కోసం సాధించిన విజయమని భావిస్తున్నాను. మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు, గ్రామానికి సేవ



చేయడం నా లక్ష్యం” అని తెలిపింది. కుటుంబ సభ్యుల ఆనందం, ప్రజల ఆశీర్వాదాలు, అక్షర సాధనతో యాతాకుల కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. కుటుంబసభ్యులు ఆమె మరింత ఎత్తులకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఆమె విజయాన్ని ఘనంగా స్వాగతిస్తూ, భవిష్యత్తులో డాక్టరుగా వెలుగొందాలని ఆశీర్వదించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది.

**- ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి.**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు**

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు బుధవారం రోజున కరీంనగర్ లో మీడియాతో మాట్లాడారు. ముఖ్యాంశాలు.... స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి. ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వాలి. వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాలను సాధిస్తాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారు. తాజామాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతం. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారు. కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసింది. రైతు భరోసా ఇయ్యడం లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోంది. ఉచితంగా బియ్యం అందిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న



అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవే. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే.... కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోంది. బీజేపీ మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోంది. బీజేపీని ఆదరించాలని కోరుతున్నా. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోంది. ఎరువుల పంపిణీ చేతగాక క్రుత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ దే. మొన్ననే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్తాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నాం. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తాం. గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించండి. 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే రెండేళ్ల జాప్యం చేశారు. హైకోర్టు ఆదేశించినందునే తప్పనిసరై ఇష్టం లేకపోయినా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది. ఎన్నికలు జరగాలన్నదే బీజేపీ అభిమతం. కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారు. రాజ్యాంగ బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలి. ఎన్నికలు జరిపి తీరాలని కోరుతున్నా. దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయి. రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. రాష్ట్రంలో బీసీఈ ముస్లింలకు సంబంధించినదే. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు. కానీ ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. దీనికి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. స్థానిక ఎన్నికలపై కోర్టు ఏ విధంగా స్పందిస్తోందో వేచి చూడాలి. కోర్టు తీర్పును ముందుగా ప్రిడిక్ట్ చేయలేం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడింది. ఈ ప్రాజెక్టు మొత్తం విచారణ చేయాలి. కానీ మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయడం సరికాదు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ప్రకారం వాటిని రిపేర్ చేయాలి. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం. పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే మా అభిమతం.

# గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు - రూ.83.07 కోట్ల నిధుల విడుదల

***సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి***

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:**
గిరిజన సంక్షేమ శాఖలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ఎట్టకేలకు ఊరట లభించింది. మొత్తం రూ.83.07 కోట్ల నిధులను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. దీని వల్ల పాఠశాలలు, హాస్టళ్లలో ఇరుక్కున్న వేతనాలు, బిల్లులు బుధవారం క్లియర్ అయ్యాయి.

డైట్ బిల్లులు: రూ.55.19 కోట్లు

హాస్టల్ కార్మికుల వేతనాలు: రూ.9.44 కోట్లు

ఆశ్రమ పాఠశాలలు/హాస్టళ్లలో దినసరి వేతన సిబ్బంది: రూ.8.84 కోట్లు

కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు (CRTలు): రూ.9.60 కోట్లు

ఈ నిధుల కోసం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి విన్నవించగా, వెంటనే స్పందించి నిధులు విడుదల చేయించారని మంత్రి తెలిపారు. ఉనిధుల మంజూరు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్ బిల్లుల కారణంగా



ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిబ్బందికి ఇది భారీ ఉపశమనమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల భోజన సరఫరా, సిబ్బంది వేతనాలు, విద్యా కార్యకలాపాల సాఫీగా సాగేందుకు ఇది దోహదం చేస్తుందని ఆయన అన్నారు. గిరిజన విద్య, సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటుకు ఈ నిధుల విడుదల మరో నిదర్శనమని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి

**- రాష్ట్ర ప్రజలందరికీ విజయ దశమి దసరా శుభాకాంక్షలు**

**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**


**- సెక్రటేరియట్ లోని తన ఛాంబర్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**- పూజలో పాల్గొన్న ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖల ఉన్నతాధికారులు**





**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:**
విజయదశమి పురస్కరించుకుని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్.ప్రియాంక, ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్, జయ భారతి, సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి.వి రావు, లింగారెడ్డి, కిషన్ రావు, పలువురు ఆర్ అండ్ బి అధికారులు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “విజయ దశమి శుభ సందర్భంగా ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖల అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. చెడుపై..మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటాం. ప్రజా ప్రభుత్వంలో ఆ దుర్గామాత ఆశీర్వాదాలతో ప్రతి ఇంట్లో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని ప్రార్థిస్తున్నాను.” అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో వాహన, ఆయుధ పూజ నిర్వహించారు. మంత్రి స్టాఫ్, గన్ మెన్ లు, పోలీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# సంపాదకీయం.. పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !



హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాద్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

## బెంగాల్‌లో దసరా ఉత్సవాలు

### - అనుకూలంగా మలచుకున్న బ్రిటిషర్లు

**కోల్‌కతా,అక్టోబర్1( వెలుతురు):**

బ్రిటిషర్లు దసరా ఉత్సవాలకు ప్రోత్సాహం ఇచ్చినట్లే ఇచ్చి దానిని తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమయ్యాయి. అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

## ఆయుధ పూజకు ప్రాధాన్యం

### - వాహన పూజలకూ ప్రత్యేకత

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):**



దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్య్రం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్ధలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

## ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

### - నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1( వెలుతురు):**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ



హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్పారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి. శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

## వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

**- జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ**

**- ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు**

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):**

తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల



బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున దప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## నూతన డీజీపీని కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**వెలుతురు,హైదరాబాద్ అక్టోబర్ 01:**
తెలంగాణ నూతన డీజీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త బుధవారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక అందజేసి, శాలువాతో సన్మానించి దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఆయన వారి సారధ్యం లో శాంతి భద్రతల పరిర క్షణ సజావుగా సాగాలని ఆయన అన్నా రు.

## దసరా అందరికీ విజయాలు, శుభాలను కలుగజేయాలి

**- సీల్ వేల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు**



**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 01 :** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రజలకు సీల్ వేల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయ దశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవనాలు వెళ్లదీయాలని అభిలషించారు.

## హైదరాబాద్ సిపి సజ్జనార్ ను కలిసిన ట్రాఫిక్ సిఐ



**బషీర్బాగ్ వెలుతురు 1 అక్టోబర్:**
మర్యాదపూర్వకంగా వనస్థలిపురం ట్రాఫిక్ సిఐ గట్టు మల్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ను కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు

## జేపల్లి గ్రామ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకు లు, జేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొర్రావత్ పవన్ నాయక్**



**వెలుతురు, కల్వకుర్తి అక్టోబర్ 01 :** విజయదశమి పర్వదినం సందర్భంగా జేపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సర్పంచ్ అభ్యర్థి పవ న్ నాయక్ హృదయపూర్వక శు భా కాంక్షలు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ఈ పండుగ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల జీవి తాల్లో కొత్త విజయాలు, ఆయురా రోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. అలాగే ఈ పం డుగలో భాగంగా జరిగే అలయ్– బలయ్, పాలపిట్ట దర్శనం, జమ్మి ఆకు (బంగారం) పంచుకోవడం వంటి సంప్రదాయాలు మన సంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తాయని తెలి పారు. చారకొండ మండలం జేపల్లి గ్రామ ప్రజలందరిపై దుర్గమ్మ అనుగ్ర హం ఎల్లవేళలా ఉండాలని అభిల షించారు.

## రాష్ట్ర ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు

**- ఈ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలి**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు అక్టోబర్ 01:** విజయదశమి (దసరా) పర్వదినాన బీసీ సంక్షేమ సంఘం ద్వారా రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినందున పార్టీల గొడవలు తగాదాలు పెట్టుకొని కొట్టుకోకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో అందరూ కలిసిమెలిసి అన్నదమ్ముల వలె సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఈ విజయదశమి మీ జీవితాల్లో కొత్త విజయాలు,వెలుగులు, ఆనందాలు ప్రేమలు ఉత్సాహం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్టు లింగం గౌడ్ తెలిపారు.

# కార్మిక జనపక్ష నాయకుడు మన్నెబోయిన నర్సింలు యాదవ్ 50వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:**






మరవలేని మనిషి "మన్నెబోయిన" మన్నెబోయిన నరింహులు యాదవ్ ను తెలుగు జాతి మరవదని,స్వతంత్ర సమరానికి తన ఊపిరి తో ఉత్తేజం కలిగించిన జ్వాల మన్నెబోయిన నరింహులు యాదవ్ అని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణా యాదవ్ అన్నారు.బుధవారం నాడు మన్నెబోయిన నరింహులు యాదవ్ 50వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణా యాదవ్ మాట్లాడుతూ..ఎప్పటికీ ఆరని అగ్ని కణం,అగ్ని గుండం "మన్నె బోయిన"అని ఎం బి కృష్ణా యాదవ్ తడితరులు అభివర్ణించారు కొడుకులు మాజీ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఏం గోపాల్ యాదవ్. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎంబి విజయ కుమార్ యాదవ్. ఎన్నారై ఎం వెంకటేశ్వర్లు యాదవ్. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్. కూతుర్లు జి భారతి. మారం పుష్పలత. జై వసంత యాదవ్. మాజీ తెలంగాణ ఉమెన్ టీచర్ ఫెడరేషన్ నాయకురాలు ఏం రేణుక యాదవ్. ఎం ఉమా యాదవ్ హేమలత యాదవ్ ఏం అజయ్ కుమార్ యాదవ్ జ.ప్రేమ్ కుమార్ యాదవ్. ఏం సత్యనారాయణ యాదవ్ జ. అశోక్ బాబు యాదవ్. నిరంజన్ కుమార్ యాదవ్. కాశీ చంద్ర యాదవ్. నికేతన్ కుమార్ యాదవ్. సారిక యాదవ్ బాలసుబ్రమణ్య తేజ యాదవ్. ఎం.బి బాల హర్షిత. యాదవ్ మోరియా యాదవ్ .ఇరాన్ యాదవ్ . భార్గవ్ యాదవ్. మంజు. మౌనిక. కల్పన డాక్టర్ ప్రనిత యాదవ్ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాన్ని పాల్గొని మన్నెబోయిన నర్సింలు యాదవ్ గారి సేవలను జీవితకాలం గుర్తుంచుకున్న విధంగా హైదరాబాద్ ప్రజలు మరియు మరి ముఖ్యంగా అడిగ్మెట్ ప్రజలు గుర్తుంచుకుంటారని తెలియజేశారు

# నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

### ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా



మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

***పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడా మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి***

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:**



చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను జరుపుకుంటారు తెలంగాణ ప్రజలకు దసరా పండుగ ప్రత్యేకమైనదిగా ఈ సందర్భంగా గుర్తు చేశారు జమ్మి ఆకును ఇచ్చి చిన్న పెద్ద అంతా అలాయ్ బలాయ్ తీసుకోవడం ప్రేమ ఆప్యాయతలకు మన సంస్కృతి నిదర్శనం అన్నారు ప్రజలు అందరి జీవితాల్లో చెడు తొలిగి మంచి జరిగి సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు




## బీసీ రిజర్వేషన్లకు ఎలాంటి ఆటంకాలు కలగవద్దని కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు అక్టోబర్ 01:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా చూడాలని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎవరి జనాభా దామాషా ప్రకారం వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలు 60 శాతం ఉన్న కేవలం 42 శాతం రిజర్వేషన్లు అడుగుతున్నప్పుడు మిగతావారు దీనికి అడ్డుపడటం సరికాదన్నారు.

## సీనియర్ జర్నలిస్టు ఎరుకల హిమగిరి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మర్రిగూడ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్



**చండూరు వెలుతురు అక్టోబర్ 01:** నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు పూజ్యశ్రీ ఎరుకల హిమగిరి 22.09.2025 సోమవారం రోజున మరణించడం జరిగింది, చండూరు మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్ మార్కెట్ యార్డ్ పక్కన 01.10.2025 బుధవారం రోజున పూజ్యశ్రీ ఎరుకల హిమగిరి గారి పెద్దకర్మ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నమస్కరించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, వారితోపాటు కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఐదు మండలాల్లో ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా ఇవ్వకపోవడం బాధాకరం

**- న్యాల్కల్ మాజీ జడ్పీటీసీ స్వప్న భాస్కర్...**





**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఒక్క మండలంలో కూడా ఎస్సీ రిజర్వేషన్ లేకపోవడంపై న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు స్వప్న భాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ లపై కపట ప్రేమ ఉంది. ఐదు మండలాల్లోని కోహిర్, న్యాల్కల్ మండలాల్లో ఎస్సీ ల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఒక మండలానికైనా రిజర్వేషన్ కేటాయించకపోవడం బాధాకరమైన విషయం. ఇది ఎస్సీ లను అసలు పరిగణనలోకి తీసుకోని తీరును ప్రతిబింబిస్తుంది," అని వ్యాఖ్యానించారు. ఎస్సీ లు ఆత్మగౌరవంతో బతకాలని కోరుకుంటున్న తరుణంలో, అధికార పార్టీ వారిని విస్మరించడం తగదని, ఈ వైఖరికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని ఆమె హెచ్చరించారు. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 65,000 పైగా ఎస్సీ ఓటర్లు ఉన్నారని స్వప్న భాస్కర్ గుర్తు చేశారు.

## శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 01**

శివాలయం దగ్గర పదవ రోజున శ్రీ మహాకాళి అవతారంలో భక్తులకు దర్శనమిస్తుంది. మహాకాళి అవతారం సకల విజయాలను ఇచ్చే (జయంతి),శుభాలను కలిగించే (మంగళ),చీకటిని తొలగించే (కాళీ),శ్రేయస్సు నిచ్చే (భద్రకాళి,)పుల్లెల దారిని కపాలిని కష్టాలను దూరం చేసే(దుర్గా), క్షమించే (క్షమా),శుభకారిణి (శివా),సకల లోకాలకు ఆధారమైన (ధాత్రి), హోమాలను స్వీకరించే (స్వాహా), మిత్రుడు కార్యాలయం స్వీకరించే స్వధా దేవత స్వరూపిణి అయిన స్వరూపిణి అయిన అమ్మ నీకు నమస్కారములు,ధైర్యం శక్తి లభించి,కష్టాలు మరియు శత్రు భయం తొలగుతాయని విజయదశమి కి అమ్మవారి ఆశీస్సులతో విజయాలు కలగాలని శశిధర్ స్వామి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మహాకాళీ ని దర్శించడం వల్ల అరిషడ్వర్గాలు,సర్వ దోషాలు,పటాపంచలవుతాయి. ఈ కార్యక్రమంలో బట్టే సంతోష్ కుమార్,దావనూరి చింటూ, బాలగోని కళ్యాణ్, ప్రవీణ్ కుమార్,రాజు,యశ్వంత్ భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు రావణాసుర బొమ్మ దాతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ చిలువేరు



**కేసముద్రం వెలుతురు అక్టోబర్ 01:** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు.. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్నటువంటి రావణాసుర వద కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ... అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వద కార్యక్రమానికే కాదు మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కంచుకట్ల సంపత్ వసంతలక్ష్మి

**గట్టుప్పల్ వెలుతురు అక్టోబర్ 01:** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వెలమకన్నె వారు ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం దగ్గర భక్తిశ్రద్ధలతో మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ వసంత లక్ష్మి పూజ నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు



అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి కంచుకట్ల సంపత్ వసంతలక్ష్మి ల చేతులమీదుగా భక్తులకు వడ్డించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ గ్రామాలలో యూతు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుకు వచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం, గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ



సేవాదళ్ అధ్యక్షు లు రావుల పర్వతా లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ నామాపురం మాజీమండల ప్రాదేశిక సభ్యులు భీమనపల్లి రాములు, నామాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ లు సురిగి యాదయ్య, భీమనపల్లి రాములు,నామాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాజుల యాదయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ లీడర్ కంచుకట్ల గణేష్ పూజారి ఆదిత్యతివారి కమిటి సభ్యులు రావుల శేఖర్, రావుల రవి, గంగనగొని మహేశ్, నిట్టూ శివరాజ్, కంపే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ మండల అభ్యర్థిగా నమ్మకస్థులకు అవకాశం ఇవ్వాలి

**- పూటకో పార్టీ మారే వారికంటే, కష్టకాలంలో నిలబడ్డవారికే ప్రాధాన్యత కల్పించాలి...**

**- వల్పసని రాములు ముదిరాజ్ డిమాండ్...**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** జహీరాబాద్ మండలంలో రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో పార్టీకి నిబద్ధత చూపినవారికే ప్రాధాన్యత ఇవ్వాలని, పూటకో పార్టీ మారే వారిని పరిశీలించరాదని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వల్పసని రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత దశాబ్దంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా తాము కాంగ్రెస్ పార్టీ తరపున నిబద్ధతతో పోరాడుతూ కార్యకర్తలకు అండగా నిలిచామని, పార్టీలో మొదటినుంచి ఉన్నవారే స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. ఇక్కడి బలమైన పాత నాయకత్వానికి, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే పార్టీకి నష్టం జరుగుతుంది. నియోజకవర్గం స్థాయిలో పార్టీ మద్దతుదారుల్లో అసంతృప్తి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పార్టీ అభ్యర్థుల ఎంపికలో నిజమైన నేతలకు, బాధ్యతగా పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చి, పార్టీ పునర్వైభవానికి దోహదపడాలని వల్పసని రాములు ముదిరాజ్ అన్నారు.

# బతుకమ్మ పండుగతో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు

**- మాజీ జడ్పిటిసి ఏసురత్నం, చిరంజీవి రెడ్డి....**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిందని మాజీ జెడ్పిటిసి ఏసురత్నం, సీనియర్ నాయకుడు చిరంజీవి రెడ్డి అన్నారు. బతుకమ్మ ఉత్సవాలు మహిళల ఐక్యతకు, రాష్ట్రపు సాంస్కృతిక గౌరవానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం జహీరాబాద్ మండలంలోని రాయపల్లి(డి) గ్రామంలో బతుకమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. చిన్నలు, పెద్దలు, మహిళలు – అన్నివర్గాలు ఆత్మీయంగా పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పాటలతో గ్రామాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఏసురత్నం, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, పాండురంగారెడ్డి, కెంపుల బక్కన్న, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువసేన మట్టి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో యువసేన మట్టి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను శుభ్రంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేసి, వారిపై ప్రత్యేక అలంకారాలు చేసి, సంప్రదాయ పాటలతో బతుకమ్మ ఆడుతూ పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. అత్యంత ఆకర్షణగా అమ్మవారి వేషధారణలో పాల్గొన్న మహిళలు, ఈసారి బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహిళలు, "బతుకమ్మ పండుగ ద్వారా మహిళల ఐక్యత, శక్తి, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయి. శక్తిస్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలి," అని ఆకాంక్షించారు.

# పాము కాటుకు గురైన బాధితుని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం, పొట్ పల్లి గ్రామానికి చెందిన మొగలయ్య పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి ఆయనను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆసుపత్రికి చేరుకుని బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశిస్తూ, బాధితుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మీతో ఉంది, ధైర్యంగా ఉండండి అంటూ భరోసానిచ్చారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతపై ఎల్లప్పుడూ నిబద్ధంగా ఉందని, అవసరమైతే మరింత మెరుగైన వైద్యం కోసం ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు, ఝరసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, కోహీర్ మండల మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, గ్రామ నాయకులు సిద్దన్న పటేల్, శాంత్ కుమార్, బసప్ప, మాణిక్యప్ప, రామన్న తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# ఆర్ఎస్సెస్ శతాబ్దం పాటు సేవ, త్యాగం, జాతీయ నిర్మాణం

**డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ గారు 1925 సెప్టెంబర్ 27న నాగపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్సెస్) స్థాపించినప్పుడు, అది ఇంత విశేషమైన ప్రయాణం సాగిస్తుందని చాలా మందికి ఊహకలగలేదు. నేడు ఆర్ఎస్సెస్ భారతదేశ సామాజిక అస్తిత్వాన్ని రూపుదిద్దిన, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిన, బలహీన వర్గాలను శక్తివంతం చేసిన, శాశ్వతమైన నాగరిక విలువలను పోషించిన నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలుస్తోంది. శతాబ్దోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సమయంలో, దాని ప్రయాణాన్ని మరలా పరిశీలించడం సముచితం.**



**రాజ్‌నాథ్ సింగ్**

ఢిల్లీలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్ఎస్సెస్ సర్‌సంఘచాలక్ శ్రీ మోహన్ భగవత్ గారు సంస్థ యొక్క సమగ్ర తత్వాన్ని గుర్తుచేశారు. ఆయన ఇలా అన్నారు: "మతం వ్యక్తిగత నిర్ణయంబీ దానిలో ఎటువంటి ప్రలోభం గాని బలవంతం గాని ఉండరాదు." ఈ దృక్కోణం సంఘ్ యొక్క స్థాపక తత్వాన్ని ప్రతిబింబిస్తుందిసంఘర్షణ కంటే సమన్వయం, విభజన కంటే సంఘబలం, భౌతిక సౌఖ్యం కంటే వ్యక్తిత్వ నిర్మాణం.

రోజువారీ శాఖాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా, ఆర్ఎస్సెస్ క్రమశిక్షణ, ధైర్యం, భారతీయ సాంస్కృతిక వారసత్వంపై గర్వాన్ని పెంపొందించి, సమాజం మరియు దేశ సేవనే పరమ ధర్మంగా భావించే వ్యక్తులను తీర్చిదిద్దింది.

అందువల్లే స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్ఎస్సెస్‌ను "ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్‌జిఒ"గా పొగిడారు. స్వతంత్ర భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన సామాజిక–సాంస్కృతిక ఉద్యమాల్లో ఆర్ఎస్సెస్ ప్రత్యేకంగా నిలుస్తుందని గుర్తు చేశారు.

### విభజనలో సేవా గాథ

స్వాతంత్ర్యం విభజన అనే విషాదంతో వచ్చింది. లక్షలాది ప్రాణనష్టం, కోట్లాది మంది ఇళ్లనుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ దుర్ఘటనలో ఆర్ఎస్సెస్ స్వయంసేవకులు నిరుపమానమైన ధైర్యంతో ముందుకొచ్చి బాధితులను రక్షించారు, శిబిరాలు ఏర్పరిచి ఆహారం, వైద్యం అందించారు, మహిళలు–పిల్లలను కాపాడారు. పంజాబ్‌లో పరిస్థితులు నియంత్రణలో లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులే తమ కుటుంబాలను రక్షించమని సంఘ్ సహాయం కోరారు. ది ట్రిబ్యూన్ పత్రిక ఆర్ఎస్సెస్‌ను అప్పట్లో "పంజాబ్ కత్తి చేయి" అని అభివర్ణించింది.




ఈ స్ఫూర్తి తరువాత కూడా కొనసాగింది. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో ఆర్ఎస్సెస్ మళ్లీ ముందుకొచ్చి సిక్కులకు ఆశ్రయం కల్పించింది. ప్రముఖ రచయిత ఖుష్వంత్ సింగ్ గారు కూడా ఆర్ఎస్సెస్ పాత్రను పొగిడారు.

### అల్పసంఖ్యాకుల రక్షణలో ఆర్ఎస్సెస్

ఆర్ఎస్సెస్‌ను మెజారిటేరియన్ సంస్థ అని ఆరోపించడం అసత్యం. 1947లో లీగ్ ప్రేరేపించిన గుంపులు స్వర్ణ మందిరంపై దాడికి వచ్చినప్పుడు, ఆర్ఎస్సెస్ స్వయంసేవకులు లాఠీలు, కత్తులతో వారిని తరిమికొట్టి గురుద్వారాను కాపాడారు. మూడు రోజుల తరువాత మరో దాడిని గంటల తరబడి పోరాడి అడ్డుకున్నారు.

### దేశ సమగ్రతలో పాత్ర

జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడి చేసినప్పుడు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు మహారాజా హరి సింగ్‌ను భారత్‌లో విలీనం చేయమని ఒప్పించేందుకు గురూజీని పంపారు. స్వయంసేవకులు సైన్యానికి సరఫరాలు, శరణార్థుల రక్షణలో సహకరించారు. 1954లో పోర్చుగీసుల నుండి దాద్రా–నగర్ హవేలీ విముక్తి, గోవా విమోచన ఉద్యమంలో కూడా సంఘ్ చురుకుగా పాల్గొంది.

### అత్యాచార వ్యతిరేక పోరాటం

1975లో ఎమర్జెన్సీ సమయంలో ఆర్ఎస్సెస్ రాజ్యాంగ రక్షణ కోసం అగ్రగామిగా నిలిచింది. ది ఎకనమిస్ట్ 1976 జనవరిలో "ఈ ఉద్యమానికి ప్రధాన బలగాలు జనసంఘ్, ఆర్ఎస్సెస్ నుండి వచ్చాయి" అని రాసింది. లక్షలాది మంది స్వయంసేవకులు జైలు పాలయ్యారు.

### వనవాసి సంక్షేమం

1952లో స్థాపించబడిన వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ నేడు దేశంలోనే అతిపెద్ద గిరిజన సంక్షేమ సంస్థగా 20,000 పైగా ప్రాజెక్టులు, 52,000 గ్రామాలు, 323 జిల్లాల్లో విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, సాంస్కృతిక పునరుద్ధరణలో పని చేస్తోంది.

### మహాత్మా గాంధీతో సంబంధం

1934లో వర్ధాలోని శిబిరాన్ని సందర్శించిన గాంధీజీ ఆర్ఎస్సెస్ క్రమశిక్షణ, అస్పృశ్యత లేమి, సాదాసీదా జీవనశైలిని ప్రశంసించారు. 1947 సెప్టెంబర్ 16న ఢిల్లీలో స్వయంసేవకులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో వారి సేవా స్ఫూర్తిని పొగిడారు. 1948లో ఆయన హత్య అనంతరం ఆర్ఎస్సెస్ 13 రోజులు శాఖలను నిలిపివేసి గౌరవ నివాళి అర్పించింది.

### ఈశాన్య భారతంలో పాత్ర

1946లో గౌహతిలో మొదటి శాఖా స్థాపించి, ఆ ప్రాంతంలో విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల ద్వారా వేరుపాటు భావన తొలగించేందుకు కృషి చేసింది.

### కోవిడ్‌లో సేవా దృక్పథం

2021 మేలో, కర్ణాటకలోని కోలార్‌లో మూసివేయబడిన బీజీఎంఎల్ ఆసుపత్రిని కేవలం రెండు వారాల్లో 300 మంది స్వయంసేవకులు పునరుద్ధరించి వందలాది రోగులకు సేవలు అందించారు. శతాబ్దం పూర్తయిన ఈ సందర్భంలో కూడా ఆర్ఎస్సెస్ తన స్థాపక తత్వాన్ని అనుసరిస్తూ నిశ్శబ్దంగా, నిస్వార్థంగా దేశసేవ చేస్తూనే ఉంది.

# ఫీజు రియంబర్స్‌మెంట్ వ్యవహారం

**మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం**

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు.పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవోద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.

# సంతాప ప్రకటన



తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం పట్ల మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కుటుంబంలో ఒక నిబద్ధత గల కార్యకర్త నుండి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగిన నాయకుడు దామోదర రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ మహనీయుడి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి సురేఖ ప్రార్థించారు.






## శేఖర్ మామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా కానుకగా పేదప్రజలకు దుస్తులు పంపిణీ

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ)**



**ఆదిభట్ల వెలుతురు అక్టోబర్ 01:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంఆదిభట్ల మున్సిపాలిటీ దసరా పండుగ సందర్భంగా దసర పండుగ కానుకగా శేఖర్ మామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు దుస్తులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్,గౌడ్(మామ) తనయుడుతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ వైస్ చైర్మన్ దేవాగౌడ్, ఈసందర్భంగా శేఖర్ గౌడ్ మామ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ప్రతిఏడాది దసరా పండుగ సందర్భంగా దసరా కానుకగా ముందుగా గ్రామంలోని పేదప్రజలకు వృద్ధులకు దుస్తులు మహిళలకు చీరలు పంపిణీ చేస్తామన్నారు పేదప్రజలకు ప్రతి దసరా పండుగకు దుస్తులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంటుంది అని అన్నారు. ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో దుస్తులు తీసుకున్న మహిళలు వృద్ధులు మున్సిపాలిటీ కార్మికులు తదితరులుపాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు..



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:** మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు.. గ్రూప్ 2 లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ డిపార్ట్మెంట్ కు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్









# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

**- పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం**

**న్యూఢిల్లీ,అక్టోబర్1( వెలుతురు):**
పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్‌–డౌన్.. వీల్‌–జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్ ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్లాన్లు ఉన్నాయని వారు పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

**- 3శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం**

**న్యూఢిల్లీ,అక్టోబర్1( వెలుతురు):**
ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు.ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# డిసెబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

**- కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్1( వెలుతురు):**
రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5–6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్‌–రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండుసార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్‌–మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.



# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి



**తిరుమల,అక్టోబర్1( వెలుతురు):**
శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందా నామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్దాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

**- పుష్కరిణిలో చక్రస్నాన తీర్థం**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఇవో తదితరులు**



**తిరుమల,అక్టోబర్1( వెలుతురు):**
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

**- మహిషాసురమర్థిని అలంకారంలో దుర్గమ్మ**




**విజయవాడ,అక్టోబర్1( వెలుతురు):**
ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్థినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు, భవానీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది.అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమిర్థిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్థిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

**- వేడుకగా అక్షరాభ్యాసాలు**

**నిర్మల్,అక్టోబర్1( వెలుతురు):**



ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవార్ం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

**విశాఖపట్టణం,అక్టోబర్1( వెలుతురు):**
ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోన్రూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# దసరారోజు రావణ దహనం

**- ఉత్తరాదిలో ఏటాసందడి**



**విజయవాడ,అక్టోబర్1( వెలుతురు):**
దసరా పండుగ హిందువులకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడు రావణుడిని ఓడించిన విజయాన్ని, అలాగే దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. దసరా రోజున రావణ దహనం చేయడం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయి. ఇకపోతే ప్రతి సంవత్సరం దసరా వచ్చినప్పుడు, దేశవ్యాప్తంగా రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఢిల్లీ సహా అనేకరాష్ట్రాల్లో రావణదహనం చేస్తారు. మత విశ్వాసాల ప్రకారం, రావణుడికి పది తలలు బ్రహ్మ ఇచ్చిన వరంగా వచ్చాయి. అతను బ్రహ్మను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రమైన తపస్సు చేసి, తనను తాను పదిసార్లు శిరచ్ఛేదం చేసుకున్నప్పుడు, అతని అంకితభావానికి మెచ్చిన బ్రహ్మ అతని అపారమైన జ్ఞానం, శక్తికి చిహ్నంగా పది తలల వరం ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి. అయితే, రావణాసురుడి పది తలలు అతని 10 ముఖ్య లక్షణాలను కూడా సూచిస్తాయి. రావణుడికి ఎంత జ్ఞానం ఉన్నా.. సకల సంపదలు కలిగి ఉన్నా.. మితిమీరిన కోరికల వల్ల అతడు ఏదీ అనుభవించలేకపోయాడు. రావణుడు తన జ్ఞానం, శక్తి పట్ల గర్వపడ్డాడు, చివరికి అది అతని పతనానికి దారితీసింది.రావణుడిని దహించే సంప్రదాయం, దుష్టత్వాన్ని శిక్షించి, ధర్మాన్ని నిలబెట్టడానికి జరుగుతుంది. రావణుడు రాముడి భార్య అయిన సీతను అపహరించి, తన సొంత రాజ్యమైన లంకలో బంధించాడు. సీతను విడిపించుకోవడానికి, రావణుడిని ఓడించి, ధర్మాన్ని స్థాపించడానికి రాముడు రావణుడితో యుద్ధం చేసి అతన్ని సంహరించాడు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

**చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం**

**లక్నో,అక్టోబర్1( వెలుతురు):**
పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్–ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్–ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.



బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళు తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎంకు ప్రమాదం

**- షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం**

**- బాటిళ్లు ఎత్తుకెళ్లిన జనం**

**హైదరాబాద్,అక్టోబర్1( వెలుతురు):**
హైదరాబాద్ రామంతపూర్‌లో లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎం విద్యుత్ ప్రమాదానికి గురయ్యింది. డ్రైవర్ అప్రమత్తతో ప్రమాద తప్పింది. సకాలంలో మంటలను ఆర్పారు. అయితే కొందరు చెల్లాచెదురుగా పడివున్న బాటిళ్లను ఎత్తుకెళ్లారు. లిక్కర్ లోడ్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై సమాచారాన్ని సేకరిస్తూ మద్య నిల్వ, విద్యుత్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ కారణాలను గుర్తించడానికి డిపార్ట్‌మెంట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## ఎమ్మెల్యే అనుచరుల దాడి

**- గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మహిళల ధర్నా**



**గుంటూరు,అక్టోబర్1( వెలుతురు):**
గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మహిళల ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అనుచరులు తమపై దాడి చేసి ఇబ్బంది పెట్టారంటూ కోటేశ్వరమ్మ అనే మహిళ ఆమె కూతురుతో కలిసి ఎస్పీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తమపై దాడి జరిగిందని మేడికొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, సీఐ దురుసుగా వ్యవహరిస్తున్నారు అని బాధిత మహిళలు పేర్కొంటున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు గాని నిందితుల్ని అరెస్టు చేయలేదంటున్నారు. మైనర్ బాలిక దాడి కేసులో నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రోశయ్యతో పాటు మరి కొంత మంది మా మామయ్యపై నాపై నడి రోడ్డులో దాడి చేశారు అని బాధిత మహిళ బంక కొటేశ్వరమ్మ తెలిపింది. మాపై కేసు పెడితే మీకు పథకాలు రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారు.. సెప్టెంబర్ 14వ తేదీన మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేసింది. మేము కేసు పెడితే మా పైనే తిరిగి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అనుచరులమని తమను బెదిరిస్తున్నారు.. మమ్మల్ని కొట్టిన వారిని సాక్ష్యం చెప్పకుండా పోలీసులు భయపెడుతున్నారు.. కొట్టిన వారిని అరెస్ట్ చేయకుండా మమ్మల్ని విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు అని బాధిత మహిళ ఆరోపించింది.

# మన శంకరవరప్రసాద్ గారు శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.




# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.



# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

## నటి దీపికా పడుకొణె సమాధానం

గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్స్ తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.



# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు

'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు. సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్ధం వరకూ విజయవంతమయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది. ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు? శివ కేశవులు చేసినంత రుచిగా ఇడ్లీలు చేయడం ఎలా సాధ్యమైందనే విషయాలు సినిమాకి కీలకం. ఇడ్లీ కొట్టుని మళ్లీ కొత్తగా నిర్మించుకోవాల్సి రావడం, ఆ సంఘటనని ఎ÷-లాష్‌బ్యాక్‌లో తల్లిదండ్రులతో ముడిపెట్టడం తరహా సన్నివేశాలు మళ్లీ సినిమాని అసలైన కథలోకి తీసుకొచ్చినట్టు అనిపిస్తాయి. ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులతో ముడిపడిన ఈ తరహా కథల్ని ఒకొక్కరు ఒక్కో శైలిలో ఆవిష్కరించారు. 'ఇడ్లీ కొట్టు'తో ధనుష్ చేసిన ఆ ప్రయత్నం చాలావరకూ ఆకట్టుకుంటుంది. కథానాయకుడు ధనుష్ నటన ఆకట్టుకుంటుంది. మురళి పాత్రలో ఒదిగిపోయారు. టీనేజ్ యువకుడిగా కొన్ని సన్నివేశాల్లో కనిపించిన ఆయన, ఆ తర్వాత కార్పొరేట్ అవతారంలోనూ, పల్లెటూరి యువకుడిగానూ చాలా సహజంగా నటించారు. పల్లెటూరి యువతి కల్యాణి పాత్రలో నిత్యమేనన్ అత్యంత సహజంగా కనిపించారు. ట్రెండీగా కనిపించే మీరా పాత్రని షాలినీపాండే పోషించారు. పతాక సన్నివేశాల్లో ఆమె పాత్ర కీలకం. శివ కేశవులుగా రాజ్‌కిరణ్ మంచి పాత్రని పోషించారు. తల్లి పాత్రలో గీతా కైలాసం కనిపిస్తారు. అరుణ్ విజయ్, సత్యరాజ్ పాత్రలు కథలో కీలకం. తండ్రీ కొడుకులుగా ఆ ఇద్దరి నటన ఆకట్టుకుంటుంది. పార్తీబన్, సముద్రఖని పాత్రలకీ ప్రాధాన్యం ఉంది. సాంకేతిక విభాగాల్లో జి.వి.ప్రకాశ్ కుమార్ సంగీతానికి ఎక్కువ మార్కులు పడతాయి. కిరణ్ కౌశిక్ విజువల్స్ కట్టిపడేస్తాయి.




# ప్రకాశ్,సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

## పరస్పర అవగాహనతో విడాకులు





ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది. ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ దంపతులకు కుమార్తె ఉంది. ఎవరి వద్ద ఉంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. తన సంరక్షణలోనే ఉంటుందని సైంధవి చెప్పగా.. జీవీ ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. ఈ క్రమంలో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీవీ ప్రకాశ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు. కోలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే, హీరోగానూ పలు చిత్రాల్లో నటించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు సంగీతం అందించాడు. సైంధవి 12వ సంవత్సరాల వయసులో ఓ టీవీ షో సింగర్‌గా గుర్తింపు పొంది. విక్రమ్ అన్నియన్ (తెలుగులో అపరిచితుడు) చిత్రంతో సినీరంగంలోకి సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో పాటలు పాడింది. తెలుగులో తొలిసారిగా ఎంఎం కిరవాణి సంగీత దర్శకత్వం వహించిన 'గంగోత్రి' సినిమాలో 'రైలుబండి' పాటను ఆలపించింది. ఈ తర్వాత నాగార్జున డాన్ సినిమాలో 'ముద్దే పెట్టు ముద్దేపెట్టు' సాంగ్‌ను ఆలపించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో పాటలు పడింది. వాస్తవానికి సైంధవి జీవీ ప్రకాశ్‌కు చిన్ననాటి స్నేహితురాలు. ఇద్దరు దాదాపు 12 సంవత్సరాల పాటు ప్రేమించుకొని 2013 జూన్ 27న పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఓ పాప సైతం ఉన్నది. ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని సమాచారం. దాంతో ఇద్దరు విడిపోయాలని నిర్ణయించుకున్నారు.

# తేరే ఇష్క్ మే టీజర్ విడుదల

బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ రాసిన ఈ సినిమాను ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com